# బీఆర్‌ఎస్‌లో చేరికల జోష్

- ఎమ్మెల్యే, సుడా చైర్మన్ సమక్షంలో భారీగా చేరికలు
- ఎన్నికల్లో పార్టీ గెలుపుకోసం సైనికుల్లా పనిచేస్తామని వెల్లడి


తిమ్మాపూర్ రూరల్: పార్టీలో చేరిన రామకృష్ణకాలనీ యువకులకు కండువా కప్పుతున్న ఎమ్మెల్యే రసమయి

మానకొండూర్, నవంబర్ 19: కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని సదాశివపల్లికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఆదివారం బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, సుడా చైర్మన్ జీవీ రామకృష్ణారావు సమక్షంలో గులాబీ కండువా కప్పుకొన్నారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన సంక్షేమ పథకాలు, సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిని చూసి పార్టీలో చేరుతున్నట్లు నాయకులు తెలిపారు. పార్టీలో చేరిన వారిలో సింగిరెడ్డి మనోహర్‌రెడ్డి, కముటం ప్రభాకర్, పిట్టల కనకయ్య, పత్తెం స్వామి, బూస రాములు, కముటం లచ్చయ్య, గుర్రం రవి, రమేశ్, రాజు, సంపత్, రాజు, చంద్రయ్య, ఎండీ రజాక్, అన్వర్, సల్మాన్, మల్లేశ్, ప్రబాకర్, రవి, రాకేశ్, శ్రీనివాస్‌తో పాటు 20 మంది యువకులు ఉన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ గ్రామాధ్యక్షుడు కముటం సంపత్, ఆర్‌బీఎస్ గ్రామాధ్యక్షుడు నామాల శ్రీనివాస్, నాయకులు సింగిరెడ్డి సంపత్‌రెడ్డి, కొమ్ముల కరుణాకర్‌రెడ్డి, సింగిరెడ్డి అనంతరెడ్డి, రామిడి చుక్కయ్య, పత్తెం మహేందర్, భాస్కర్‌రెడ్డి, బోడ నర్సింహారెడ్డి, అట్టెపల్లి శ్రీనివాస్, భాస్కర్, షేక్‌మీర్, పోచయ్య, నరేందర్, శేఖర్, సంపత్, సల్మాన్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

### రామకృష్ణకాలనీ నుంచి..

తిమ్మాపూర్ రూరల్, నవంబర్ 19: మండలంలోని రామకృష్ణకాలనీకి చెందిన 35 మంది యువకులు బీజేపీ నుంచి బీఆర్‌ఎస్‌లో చేరగా, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావుతో కలిసి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన యువకులు మాట్లాడుతూ, మానకొండూర్ యువత రసమయన్నకే జై కొడుతున్నదని తెలిపారు. ఎన్నికల్లో ఆయన గెలుపు కోసం సైనికుల్లా పని చేస్తామని, మూడోసారి మానకొండూర్ ఎమ్మెల్యేగా రసమయి బాలకిషన్ హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.


మానకొండూర్: బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీఆర్ సమక్షంలో పార్టీలో చేరిన యువకులు

# ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

- నిబంధనలు అతిక్రమించేవారిపై కఠిన చర్యలు
- హుజూరాబాద్ ఏసీపీ జీవన్‌రెడ్డి
- కేశవపట్నం, కొత్తగట్టులో కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్


మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఏసీపీ జీవన్‌రెడ్డి

శంకరపట్నం, నవంబర్ 19: ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని హుజూరాబాద్ ఏసీపీ జీవన్‌రెడ్డి కోరారు. ఆదివారం శంకరపట్నం మండల కేంద్రంతో పాటు కొత్తగట్టులో ఆర్మీ జవాన్లు, పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. కేశవపట్నం జడ్పీ ఉన్నత పాఠశాల నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ఫ్లాగ్ మార్చ్ సాగింది. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద ఏసీపీ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి ఓటరు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని కోరారు. ఎన్నికల నేపథ్యంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్టును ఎవరైనా ఉల్లంఘించినా, అల్లర్లు సృష్టించినా, ఎన్నికల నిర్వహణకు విఘాతం కలిగించినా, హింసాత్మక చర్యలకు పాల్పడినా 'సీ-విజిల్ యాప్', '100 డయల్, టోల్ ఫ్రీ నంబర్ 1950కు సమాచారం ఇవ్వాలని కోరారు. ఇప్పటికే సమస్యాత్మక గ్రామాలను గుర్తించినట్లు వెల్లడించారు. పలు రాజకీయ పార్టీలకు చెందిన పలువురు సమస్యాత్మక వ్యక్తులను బైండోవర్ చేసినట్లు తెలిపారు. బైండోవర్ చేసిన వ్యక్తులు నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. పోలింగ్ కేంద్రాలతో పాటు ఇతర ఎన్నికల నియమావళి ఉల్లంఘనలపై పక్కా నిఘా ఉంచినట్లు తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో హుజూరాబాద్ రూరల్, హుజూరాబాద్ టౌన్, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్ సీఐలు బీ సంతోష్‌కుమార్, పరుపాటి రమేశ్, పొన్నం రమేశ్, కిశోర్, శంకరపట్నం, జమ్మికుంట, ఇల్లందకుంట, సైదాపూర్ పోలీస్ స్టేషన్ల ఎస్‌ఐలు పాకాల లక్ష్మారెడ్డి, శ్రీధర్, రాజ్‌కుమార్, ఆరోగ్యం, బీఎస్‌ఎఫ్ ఆర్మ్‌డ్ ఫోర్స్, సబ్ డివిజన్ పోలీస్ ఫోర్స్, క్యూఆర్‌టీ టీమ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.


మండల కేంద్రంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న పోలీసులు, ఆర్మ్‌డ్ జవాన్లు

## ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయండి

ఇల్లంతకుంట, నవంబర్ 19: మానకొండూర్ నియోజకవర్గంలోని తిమ్మాపూర్ మండల కేంద్రంలో సోమవారం జరిగే ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరవుతున్న ఈ సభకు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని విజ్ఞప్తి చేశారు.

## పుస్తెమట్టెల పంపిణీ

గన్నేరువరం, నవంబర్ 19: మండలంలోని మాదాపూర్ గ్రామానికి చెందిన పాడి రైతు మాడుగుల పద్మ కూతురు ప్రియాంక వివాహం ఆదివారం జరుగగా, కరీంనగర్ డెయిరీ సభ్యులు హాజరై, కల్యాణమస్తు పథకం ద్వారా పుస్తెమట్టెలు అందజేశారు. కార్యక్రమంలో డెయిరీ గ్రామ చైర్మన్ బండి తిరుపతి, సూపర్‌వైజర్ లక్ష్మీనర్సయ్య, డైరెక్టర్లు రాజిరెడ్డి, రాజేందర్ రెడ్డి, బాలయ్య, భగవాన్ రెడ్డి, కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


గుండ్లపల్లిలో ఎమ్మెల్యేకు గొర్రెపిల్లను బహూకరించి కృతజ్ఞతలు చాటుతున్న యాదవులు (ఫైల్)

# సబ్బండ వర్గాలు.. బీఆర్‌ఎస్ వెంటే

ఉమ్మడి రాష్ట్రంలో ఆంధ్ర నాయకుల పాలనలో కుదేలైన కులవృత్తులకు చేయూతనందిస్తున్న బీఆర్‌ఎస్‌కు ఆయా వర్గాలు అండగా నిలుస్తున్నాయి. స్వరాష్ట్రంలో మూడోసారి కేసీఆర్ సర్కారు వస్తేనే తమకు మరింత మేలు జరుగుతుందనే బలమైన నమ్మకంతో గులాబీ పార్టీకి స్వచ్ఛందంగా మద్దతు పలుకుతున్నాయి. ఎన్నికల్లో మరోసారి భారీ మెజార్టీ అందించి పట్టంకడుతామని ఆయా సంఘాలు ఏకగ్రీవ తీర్మానాలతో కృతజ్ఞతలు చాటుకుంటున్నాయి.

*- తిమ్మాపూర్, నవంబర్ 19*

- గులాబీ పార్టీకి వెల్లువెత్తుతున్న మద్దతు
- పథకాలతో కలిగిన లబ్ధిని నెమరేసుకుంటున్న కుల వృత్తిదారులు
- మూడోసారి కేసీఆర్ సర్కారును గెలిపించుకుంటామని తీర్మానాలు

తెలంగాణ ప్రభుత్వం వచ్చాక సీఎం కేసీఆర్ గ్రామాల సమగ్రాభివృద్ధిలో భాగంగా కులవృత్తులకు తోడ్పాటు అందించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా అనేక పథకాలు తీసుకువచ్చి అర్హులకు లబ్ధి చేకూర్చారు. యాదవులకు గొర్రెల పంపిణీ, బీసీ కుల వృత్తిదారులకు ఆర్థిక సాయం, దళితులకు దళిత బంధు, కార్పొరేషన్ల ద్వారా రుణాలు ఇచ్చి అభివృద్ధికి సహకారం అందించారు. ప్రభుత్వం ద్వారా ఆర్థిక సాయం పొంది నేడు కులవృత్తిలో రాణిస్తున్న వృత్తిదారులు, సబ్బండ వర్గాలు, నేడు బీఆర్‌ఎస్‌తో కలిసి అడుగులేస్తున్నాయి. సీఎం కేసీఆర్ వల్లే తమ కులవృత్తులు బాగుపడ్డాయని స్పష్టం చేస్తున్నాయి. గత ప్రభుత్వాలు తమను ఏనాడూ పట్టించుకున్న పాపాన పోలేదని, తమను అభివృద్ధి వైపు అడుగులేయించిన ప్రభుత్వానికి తమ మద్దతు తెలుపుతూ పలు సంఘాలు తీర్మానించుకుంటున్నాయి.


### అభివృద్ధిపై సర్వత్రా చర్చ

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ పార్టీల విధానాలపై ఇప్పటికే గ్రామాల్లోని కుల సంఘాల్లో చర్చ జరుగుతున్నది. మెజార్టీగా అభివృద్ధి చేసిన బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి అంతా అండగా నిలువాలని చర్చించుకోవడం కనిపిస్తున్నది. నియోజకవర్గంలో ఎక్కడా లేని విధంగా పెద్ద సంఖ్యలో కుల సంఘాల భవనాలను సైతం ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పూర్తిచేయించి అందజేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటున్నారు. ఏ గ్రామానికి వెళ్లినా అతి తక్కువ మంది సభ్యులు ఉన్న కుల సంఘాలకు సైతం పక్కా కుల సంఘాల భవనాలు నిర్మించి ఇచ్చారని కొనియాడుతున్నారు. అన్ని రకాలుగా అండగా ఉంటున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి మద్దతు ఇచ్చి మెజార్టీ అందించేందుకు కుల సంఘాలు సిద్ధమయ్యాయి.

# వివాహ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే

ఇల్లంతకుంట, నవంబర్ 19: మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం జరిగిన వివాహ వేడుకలకు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ హాజరై వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని కందికట్కూర్ గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్త నక్క మహేశ్, గాలిపెల్లి గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు రవీందర్ రెడ్డి కుమారుడి వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం మండలంలోని అనంతారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బొల్లం రేణుక కూతురు శారీ ఫంక్షన్‌కు హాజరై చిన్నారిని దీవించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ సిద్దం వేణు, ఏఎంసీ చైర్మన్ మామిడి సంజీవ్, ఏఎంసీ మాజీ చైర్మన్ చింతపల్లి వేణు రావు, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డితో పాటు మండల నాయకులు పాల్గొన్నారు.

# బీఆర్‌ఎస్‌ను గెలిపించుకుంటేనే సంక్షేమం


మన్నెంపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న ఏకానందం తదితరులు

తిమ్మాపూర్ రూరల్, నవంబర్ 19: ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ కారు గుర్తుపై ఓటేసి గెలిపించుకుంటేనే రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమం కొనసాగుతుందని రాష్ట్ర నాయకుడు ఉల్లెంగుల ఏకానందం అన్నారు. ఆదివారం మండలంలోని మన్నెంపెల్లి గ్రామంలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మద్దతుగా ఆయన ప్రచారం నిర్వహించారు. గ్రామంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ, అది ఎమ్మెల్యే రసమయితోనే సాధ్యమైందని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ మేడి అంజయ్య, ఉపసర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్, నాయకులు పాల్గొన్నారు.